# ప్రలోభాలకు లొంగొద్దు

- ప్రశ్నించే హక్కును కోల్పోవద్దు
- స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఓటు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం
- ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

### బాధ్యతగా ఓటు వేయాలి

ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. నెల్లికుదురులో 33 లొకేషన్‌లలో 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశబూమని, పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని 80 ఏళ్లు దాటిన వయో వృద్ధులకు, నడవలేని దివ్యాంగులకు 12డీ ఫారం ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే విధంగా హక్కు కల్పిస్తామన్నారు. ఇందులో యువత ఆట పాటలతోనే కాకుండా సమాజహితం కోరే వ్యక్తులుగా భాగస్వామ్యం అందించాలన్నారు. 'ప్రతిరోజూ మనం ఏ డ్రెస్ వేసుకోవాలో 10 నిమిషాలు ఆలోచిస్తాం' అదే 5 ఏళ్లు పాలించే వారి కోసం ఎవరికి ఓటు వేయాలనేది ఎంతగా అలోచించాలో మీరే ఆత్మవిమర్శ' చేసుకోవాలన్నారు. 14 నుంచి 24 ఏళ్ల మధ్య కాలంలో మనిషి జీవితంలో ప్రగతి సూచించేదని, మరువొద్దని సూచించారు. కుల మతాలకు అతీతంగా, పేద, ధనిక అనే తారతమ్యాలు లేకుండా భారత రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఓటును స్వేచ్ఛగా వేయాలన్నారు.



అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

నెల్లికుదురు, నవంబర్ 8: ఓటు హక్కు వినియోగించుకోవడంలో సామాజిక బాధ్యత గుర్తుంచుకొని తాత్కాలిక తాయిలాలు, ప్రలోభాలకు లొంగొద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక యువతకు సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బుధవారం చేపట్టిన స్వీప్ ఓటరు చైతన్యం– ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ తీశారు. ఇందులో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక జెండా ఊపి ప్రారంభించారు. అంగన్‌వాడీ ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొని ఓటు హక్కు చైతన్యంపై నినాదాలు చేశారు. ప్లకార్డులు, బ్యానర్లను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఓటరు సమాజహితం కోరాలని, సామాజిక బాధ్యతగా ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. తాయిలాలు, ప్రలోభాలకు లొంగితే 5 సంవత్సరాలు సామాజిక అవసరాల కోసం నేతలను ప్రశ్నించే హక్కును కోల్పోతామన్నారు. మొదటి సారి ఎక్కడ ఓటు హక్కును వినియోగించుకున్నామనేది జీవితాంతం గుర్తుండి పోతుందని, మీరందరూ ఓటు హక్కు ప్రాధాన్యతను మీ తల్లిదండ్రులు, స్నేహితులకు తెలుపాలని పేర్కొన్నారు. ' మనం ఒక్కరమే ఆలోచిస్తే ఏమి అవుతుందిలే అని అనుకోకుండా ఒక్కొక్కరుగా ఆలోచిస్తేనే అది ప్రభంజనంగా మారి సమాజ భవిష్యత్‌ను మారుస్తుందని వివరించారు. ఇక్కడ కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించినంత ఉత్సాహం ఓటు హక్కు వినియోగంలో సైతం ప్రదర్శించాలని సూచించారు. యువత ఎక్కువ శాతం ఓటు హక్కు వినియోగించుకోవడంలేదని రికార్డులు చెబుతున్నాయని, వారిలో మార్పు తీసుకు రావడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, ఇంటర్ విద్యాధికారి సత్య నారాయణ, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో శేషాద్రి, యువత, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఓటు వినియోగంపై పండ్ల వ్యాపారికి అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ శశాంక

### ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఆదేశించారు. ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్‌తో కలిసి మండలంలోని మేచరాజుపల్లి, ఎర్రబెల్లిగూడెం, నైనాల, వావిలాల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. పోలింగ్ నిర్వహణకు గదులు అనుకూలంగా మార్చుకోవాలని, ర్యాంపుల నిర్మాణం సరిచేసుకోవాలని, అదనంగా లైట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారుల మధ్య సమన్వయం పెంచుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రంపై పట్టు సాధించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి శశాంక

మహబూబాబాద్, నవంబర్ 8: పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో నీటి సమస్య, రన్నింగ్ వాటర్ కనెక్షన్ ఉండాలన్నారు. 2 ట్యూబ్ లైట్స్, వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటుకు 2 త్రీపిన్ ప్లగ్ ఏర్పాటు చేయాలన్నారు. వారంలోగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు ప్రతి పోలింగ్ సెంటర్‌ను సందర్శించి పరిశీలించాలని, వసతుల కల్పనపై నివేదిక ఇవ్వాలన్నారు. గొల్లచెర్లలో చేపట్టిన ర్యాంపు నిర్మాణాలు, వీల్ చైర్‌కు అనుకూలంగా లేవని, అధికారులు పోలింగ్ కేంద్రాల నుంచి వసతి గృహాలను వినియోగించుకోవాలని చెప్పారు. 'మన ఊరు– మన బడి' కార్యక్రమం కింద చేపట్టిన పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, మిగతా సెంటర్లలో బార్ కేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# దీపావళికి నాలుగు ప్రత్యేక రైళ్లు

సిటీబ్యూరో, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): దీపావళి పండుగ సందర్భంగా నాందేడ్–పాన్వెల్ రైల్వే స్టేషన్ల మధ్య నాలుగు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తూ రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 10 నుంచి 18వ దీ వరకు ఈ నాలుగు రైలు సర్వీసులు రాకపోకలు కొనసాగిస్తాయన్నారు. ఈ స్టేషన్ల మధ్యలో అధిక సంఖ్యలో ప్రమాణికులు ఉన్నందున రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- కేజీబీవీ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం
- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన అందివ్వాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు
- కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో అకస్మిక తనిఖీలు


కేజీబీవీ విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నెల్లికుదురు, నవంబర్ 8: విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పీ రామారావు అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీల్లో బుధవారం డీఈవో అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా? అని వంట ఏజెన్సీ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యాభాస్యంలో 100 మార్కులకు గురి పెట్టి శ్రమించాలని, అప్పుడే 100 మార్కులు లేదా 90 మార్కులైనా సాధించగలుగుతారన్నారు. ఇదే క్రమంలో మీరు ఉన్నత స్థానాలను లక్ష్యంగా ఎంచుకొని పట్టుదలతో శ్రమించి ప్రణాళికా ప్రకారం చదివితే బంగారు భవిష్యత్ ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా జీసీడీవో విజయ కుమారితో కలిసి కేజీబీవీని సందర్శించారు. మంగళవారం రాత్రి కూలీన ప్రహరీని పరిశీలించారు. గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నూతన ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీసీడీవో విజయ కుమారి, కేజీబీవీ ఎస్‌వో సుమలత తదితరులు ఉన్నారు.

## నేడు, రేపు జిల్లా స్థాయి కళోత్సవ్ పోటీలు

హనుమకొండ సిటీ, నవంబర్ 8 : ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో లష్కర్‌బజార్‌లోని ప్రాక్టిసింగ్ ప్రైమరీ పాఠశాలలో 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు పది అంశాల్లో జిల్లా స్థాయి కళోత్సవ్ పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. బాల, బాలికల నుంచి వేర్వేరుగా ప్రతి విభాగం నుంచి ఒక్కరి చొప్పున మెత్తం 20 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు మధుసూదన్‌రెడ్డిని 9849834110 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

***నేడు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు***

జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలను గురువారం నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు ఇద్దరు చొప్పున ప్రతి పాఠశాల నుంచి జూనియర్ 5, సీనియర్ 5 ప్రాజెక్టులను తీసుకురావొచ్చన్నారు.

## ఘనంగా రేడియాలజీ డే వేడుకలు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 8: కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం ప్రపంచ రేడియోగ్రాఫర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. రేడియాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్మనీ దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ 1895 నవంబర్ 8న అయస్కాంత తరంగాలతో పరిశోధనలు చేసి ఎక్స్‌రే కిరణాలను కొనుగొన్నాడని తెలిపారు. నాటి నుంచి అనేక రూపాంతరాలు చెందిన ఎక్స్‌రే వైద్య రంగంలో సంచలనాలు సృష్టించిందన్నారు. దీంతో ఏటా రేడియోగ్రాఫర్స్ డే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య రంగంలో కీలకంగా సేవలు అందిస్తున్న రేడియాలజీ విభాగం ఉద్యోగులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ అభిలాష్, నర్సింగ్ సూపరింటెండెంట్ సుశీల పాల్గొన్నారు.